www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 30 జులై 2024
5
తిరుపతి



కలెక్టరేట్‌లో ఒలింపిక్ క్రీడల సెల్ఫీపాయింట్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఒలింపిక్ క్రీడలు జరుగుతున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో సెల్ఫీపాయింట్‌ను ప్రారంభించి, ఫొటోదిగి క్రీడాకారులకు కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఆగస్టు 11 వరకు జరగనున్న నేపథ్యంలో ప్రపంచ దేశాలన్నీ ఒలింపిక్స్‌లో పాల్గొంటాయన్నారు. మను భాకర్ షూటింగ్‌లో కాంస్య పతకం సాధించడం గర్వకారణమన్నారు. భారతదేశం నుంచి ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న 117 మంది క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు.

టిటిడి ట్రావెల్స్‌లో రూ.100 కోట్ల స్కాం ?: కిరణ్ రాయల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వాహనాలను కొంతమంది తమ సొంత స్వార్ధ వినియోగానికి వాడుతున్నారని, శ్రీవారి సొమ్ముతో నడిచే ఈ టిటిడి వాహనాలను ట్రావెల్స్‌కి వాడుతున్నారా అని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ బాధ్యులు కిరణ్ రాయల్ ప్రశ్నించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడి రవాణా విభాగంలో గత 20 ఏళ్లుగా ఒకే వ్యక్తి తిష్ట వేసి అనేక అక్రమాలకు పాల్పడడం తమ దష్టికి వచ్చిందన్నారు. ఈ తిష్ట వేసిన అధికారి 2006లో టిటిడి విధుల్లో చేరారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకోవాలని టిటిడి ఈవో, అదనపు ఈవోలను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. టీటీడీ రవాణా విభాగంలో 100 నుంచి 150 కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఆకేపాటి సుభాషిని, హేమంత్, సుమన్ పాల్గొన్నారు.

కొన్నే పదవులు ఆశావాహులు ఎందరో..!

నామినేటెడ్‌పై అధినేతలు మల్లగుల్లాలు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఊహించని రీతిలో రాష్ట్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంది. దీంతో పార్టీల గెలుపుకోసం కష్టపడిన వారేకాకుండా, వలసొచ్చిన వారు సైతం నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. అయితే వీరిమధ్యే 'చిచ్చు రగులుతోంది. తమకంటే తమకే అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తూ, అధినేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పదవులొస్తే ఏ శాఖ నుంచి ఏ ప్రోటోకాల్ ఉంటుంది, ఎంత ఆదాయం ఉంటుందనే విషయాలపై అంచనాలు వేసుకుంటూ ప్రయత్నాలు సాగిస్తున్నారు. తిరుపతి నియోజకవర్గంలో టిటిడి బోర్డులో ఇద్దరికి బోర్డులో అవకాశం ఉంటుంది. అలాగే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఛైర్మన్, వేశాలమ్మ ఛైర్మన్, తిరుపతి స్మార్ట్‌సిటీ ఛైర్మన్‌తో పాటు తుడ ఛైర్మన్‌పదవి కూడా నామినేటెడ్ జాబితాలో ఉంది. టిడిపికైతే తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, తిరుపతి జిల్లా అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. పదవులు కొన్ని, ఆశావాహులు ఎందరో ఉన్న నేపథ్యంలో ఆయా పార్టీల అధినేతలు నారా చంద్రబాబునాయుడు, కొణిదెల పవన్‌కల్యాణ్, దగ్గుబాటు పురంధేశ్వరిలు ఎవరికి సర్దుబాటు చేస్తారో వేచి చూడాల్సిందే.

కూటమి అధికారంలోకి రావడంతో అధినేతలు కూర్చుని నామినేటెడ్ పదవుల పందేరంపై ఇప్పటికే ఓ స్పష్టతకు వచ్చారు. టిడిపి ఎంఎల్‌ఎ గెలిచిన నియోజకవర్గంలో అక్కడ నామినేటెడ్ పదవులు ఉంటే 60శాతం టిడిపికి, 30 శాతం జనసేనకు, 10 శాతం బిజెపికి ఇవ్వనున్నారు. ఆ లెక్కన తిరుపతి నియోజకవర్గంలో జనసేన ఎంఎల్‌ఎగా ఆరణి శ్రీనివాసులు గెలుపొందారు. మెజార్టీ నామనేటెడ్ పదవులు జనసేనకు వెళతాయి. దీంతో టిడిపి నుంచి విముఖత వ్యక్తమవుతోంది. ఓ వైపు టిడిపికి ఎంఎల్‌ఎ టిక్కెట్ దక్కక, నామినేటెడ్ పదవులు రాక తామెందుకు టిడిపికి పనిచేయాలంటూ వారంతా లోలోన మండిపడుతున్నారు. నామినేటెడ్ పదవులు ఆశించేవారిలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ మన్నూరు సుగుణమ్మ ఎంఎల్‌సి కోరుతోంది. అయితే ఎంఎల్‌సి పదవులు ఖాళీ కావాలంటే రెండేళ్లు పడుతుంది. గవర్నర్ కోటా, ఎంఎల్‌ఎ కోటా, స్థానిక కోటాలోనే ఎంఎల్‌సి రావాల్సి ఉంది. అంతవరకూ సుగుణమ్మ ఇన్‌ఛార్జిగా కొనసాగుతారా? లేక వేరేవారికి ఇస్తారా? అన్నది చూడాల్సిందే. తిరుపతి సీటు ఆశించిన పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఎ.మోహన్, వూకా విజయ్‌కుమార్, జె.బి.శ్రీనివాసులు, మబ్బు దేవనారాయణరెడ్డి, సైకం జయచంద్రారెడ్డి, శ్రీధర్‌వర్మ పరిస్థితి ఏంటన్నది అగమ్యగోచరంగా మారింది. బిజెపిలో టిటిడి బోర్డులో స్థానం కోసం గతంలో బోర్డు సభ్యులుగా ఉన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, మీడియా అధికార ప్రతినిధి కోలా ఆనంద్‌లో తీవ్రంగా పోటీ పడుతున్నారు. గతంలో భానుప్రకాష్‌రెడ్డికి అవకాశం ఇవ్వడం వల్ల కోలా ఆనంద్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చర్చ నడుస్తుంది. అదే పార్టీలో సామంచి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి వలసొచ్చిన నవీన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. జనసేన నుంచి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ తుడా ఛైర్మన్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తుడా ఛైర్మన్ అయితే టిటిడి బోర్డులో అవకాశం ఉంటుందన్న కారణంగా తనదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు తన అనుచరగణానికి ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నారని చర్చ. ఏదిఏమైనా కూటమి విజయం నామినేటెడ్ పదవుల పందేరంలో మరోసారి 'గ్రూపుల' చిచ్చు రగిలే అవకాశం లేకపోలేదు.

సిపిఆర్‌పై శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్

మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, మహిళ అధ్యయన విభాగం ఆధ్వర్యంలో విద్యార్థునులకు సిపిఆర్ ప్రక్రియ పై శిక్షణ నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా ఈ మధ్యకాలంలో హార్ట్ ఎటాక్ మరణాలు పెరిగిపోతున్నాయని, ఎమర్జెన్సీ సమయంలో ప్రాణాలను కాపాడే ఈ ప్రక్రియపై విద్యార్థినులకు శిక్షణ కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని, మహిళా అధ్యయన విభాగ ఇన్చార్జ్ హెడ్ డా. నీరజ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్డియాలజీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ వనజ విద్యార్థినులకు శిక్షణ అందించారు. ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి మాట్లాడుతూ ఎప్పుడు పడితే అప్పుడు ఎలా పడితే అలా సిపిఆర్ చేయకూడదని, అత్యవసర వేళల్లో అదికూడా ముందుగా అంబులెన్స్ కి ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చేలోగా మాత్రమే ఈ ప్రక్రియను జాగ్రత్తగా చేయాలని సూచించారు. కేవలం అతి కొద్దిమంది మాత్రమే ఈ ప్రక్రియపై అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ అధ్యాపకులు మునిచంద్రిక, జ్యోత్న, స్విమ్స్ ఏహెచ్ఏఐటిసి అడ్మిన్ మధుబాబు పాల్గొన్నారు.

టిటిడి అధికారులకు... రిఫరెన్స్ రిస్క్

దర్శనాల కోటా ఇవ్వాలంటూ పట్టు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం నుంచి రిఫరెన్స్ రిస్క్ (సిఫార్సుల పర్వం) ఎదురవుతోంది. పార్టీతో తమ హోదా చూపుతూ లెటర్‌ప్యాడ్‌లను తయారు చేసుకుని దర్శనం, వసతి సౌకర్యం కల్పించాలంటూ రోజుకు పదుల సంఖ్యలో టిటిడి జెఇఒ కార్యాలయానికి సిఫార్సులేఖలు వస్తుండడంతో అధికారులకు తలనొప్పిగా మారింది. అయితే టిటిడి దర్శనాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం దిశానిర్దేశం చేయకపోవడంతో 'ఎవరికి వారే యమునాతీరే' అన్న చందంగా తయారయ్యింది. గత ప్రభుత్వంలో చంద్రగిరి ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి లెటర్ల ద్వారా మాత్రమే ప్రథమ, ద్వితీయశ్రేణి నాయకులు దర్శనాలకు వెళ్లేవారు. ప్రస్తుతం బిజెపి, జనసేన, టిడిపి కూటమిల నాయకులుగా ఉన్నవారు ఎవరికొచ్చినట్లు వారు ఇష్టారాజ్యంగా దర్శనాల లేఖలు ఇవ్వడం వల్ల టిటిడి అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడి 50 రోజులు దాటింది. జనసేన నుంచి తిరుపతి ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు రోజుకు శ్రీవారి దర్శనాలు, గదుల కోసం డజన్ల కొద్దీ లేఖలను జెఇఒకు పంపుతున్నారు. తొలినుంచి ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న మరో ఇద్దరు నాయకులు ఆయన లెటర్లను ఆశించకుండా తమ హోదాలను తెలియజేస్తూ జనసేన నుంచి లెటర్‌ప్యాడ్‌లను పంపుతున్నారు. తమ లేఖలను తిరస్కరించడంతో తిరుమల వెళ్లి టిటిడి అధికారులతో గొడవ పడినట్లు తెలుస్తోంది. అధికారులు తమకెందుకు ఈ కష్టాలు అంటూ వారిచ్చిన లేఖలకూ వారంలో నాలుగు రోజులు లెటర్లకు ఓకే చేస్తున్నారు. ఇదిలా ఉండగా టిడిపిలో అరడజను మంది నాయకులు వారి సిఫార్సు లేఖలనూ పంపిస్తున్నారు. వారిలో తిరుపతి ఇన్‌ఛార్జితో పాటు, జిల్లా నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు ఉండటం గమనార్హం. గతంలో తిరుపతి సీటు ఆశించిన మరో నలుగురూ ఈ సిఫార్సు లేఖల క్యూలో ఉన్నారు. బిజెపి నుంచి శ్రీకాళహస్తికి చెందిన మరో నాయకుడు, తిరుపతికి చెందిన ఇద్దరు లెటర్‌ప్యాడ్‌లూ చెల్లుబాటు అవుతున్నాయి. నూతనంగా వచ్చిన అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ లెటర్లపై ఏం చేయాలో తెలియకుండా సిఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు సమాచారం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ లేఖల విషయమై దిశానిర్దేశం చేస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం ఉండదు.

తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి టీటీడీ సారె

ప్రజాశక్తి -తిరుమల

తిరుత్తణి శ్రీ వళ్ళీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి తరపున పట్టు వస్త్రాలను టీటీడీ ఈవో జె.శ్యామలరావు సోమవారం సమర్పించారు. టీటీడీ అధికారులకు తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయ ఛైర్మన్ శ్రీధర్, జాయింట్ కమిషనర్ అరుణాచలం, తిరుత్తణి ఆలయ బోర్డు సభ్యులు, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికి పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రాలలో తిరుత్తణి అత్యంత ప్రముఖమైనదని తెలిపారు. టీటీడీ 2006 నుండి ఆడికతికను పురస్కరించుకుని శ్రీ సుబ్రమణ్యస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆచారంగా వస్తోందన్నారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పారుపత్తేదార్ తులసి ప్రసాద్ ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగర పాలక సంస్థలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించాలని కమిషనర్ నారపురెడ్డి మౌర్య అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం తెల్లవారుజామున 18వ వార్డులోని పారిశుధ్య కార్మికుల మస్టర్ గది వద్ద కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. న్యూ బాలాజీ కాలనీలో ఇంటింటి చెత్తసేకరణను పరిశీలించారు. న్యూ బాలాజీ కాలనీ, ముత్యాలరెడ్డిపల్లి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్లలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిసిపి శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి, డిఇ మహేష్, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

పద్మావతిపార్కులో సౌకర్యాలు కల్పించండి

బైరాగిపట్టెడలోని పద్మావతిపార్కులో వాకర్స్, ప్రజలు, పిల్లలు సేదదీరేందుకు ఇబ్బందికర వాతావరణం నెలకొందని అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ టి.జనార్ధన్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన 'స్పందన' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో 50 లక్షల వ్యయంతో తుడా ఆధ్వర్యంలో పద్మావతిపార్కును అభివృద్ధి చేశారని, అయితే కాంట్రాక్టర్ పనులు సరిగ్గా చేయలేదన్నారు. వర్షం వస్తే వాకింగ్ ట్రాక్ బురదమయం అవుతుందన్నారు. కమిషనర్ స్పందిస్తూ స్మార్ట్ సిటీ తరపున పార్కులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

మా భూమిని కాపాడండి : ఎపి యానాదిసంఘం

తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలంలోని పెరిమిడి యానాదిపల్లిలోని తమ భూములను దౌర్జన్యకారుల నుంచి పరిరక్షించాలని అదనపు సబ్ కలెక్టర్ కోదండరామిరెడ్డిని కలిసి పరివర్తన సేవా సంస్థ, ఎపి యానాది సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చినట్లు అధ్యక్షులు చందమామల కోటయ్య తెలిపారు. 1975 నుంచి సాగుచేసుకుంటున్న సిజెఎఫ్ఎస్ ఫారెస్టు భూమిని 2005లో ఒక్కొక్కరికి 1.50 సెంట్లు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చారన్నారు. ఏడాది క్రితం కొంతమంది తమను భూముల్లోకి రానీకుండా అడ్డుకుంటున్నారన్నారు. తహశీల్దార్ ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లం అమరనాథ్, అడివయ్య, వెంకటేష్, రత్నమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే హమాలీలకు కూలి పెంచాలని వినతి

ప్రజాశక్తి - రేణిగుంట

రైల్వే గూడ్స్ షెడ్డులో పనిచేసే లోడింగ్ అన్‌లోడింగ్ హమాలీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రైల్వేస్టేషన్ ఇన్‌ఛార్జి జ్ఞానేంద్రకుమార్‌కు రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మునిరాజా, హమాలీ యూనియన్ నాయకులు గోవిందయ్య, సిఐటియు నాయకులు హరినాథ్, వెంకటరమణలు వినతిపత్రం ఇచ్చారు. హమాలీలకు కూలిరేట్లు పెంచాలని, విశ్రాంతి గది చూపించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జీవో ప్రకారం జీతాలివ్వాలని, మహిళలపై వేధింపులు, పని ఒత్తిడి తగ్గించాలని కోరారు.

సుజాతకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ, సమాచార శాస్త్ర శాఖ విభాగం విద్యార్థి, సైంటిస్ట్-ఈ, సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ శ్రీహరికోట నందు పనిచేస్తున్న సుజాతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ, సమాచార శాస్త్ర శాఖ విభాగ ఆచార్యులు కె. పద్మిని పర్యవేక్షణలో "కాంట్రిబ్యూషన్ ఆఫ్ నాసా సైంటిస్ట్స్ ఇన్ అడ్వాన్స్ టెక్నాలజీస్ అండ్ ఏరోస్పేస్ కలెక్షన్: ఏ బిబిలియోమెట్రిక్ స్టడీ" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయంకు సమర్పించారు.

బల్లారం ప్రసాదరావుకు...

యోగి వేమన విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయం ఉద్యోగికి తిరుపతి ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ శాఖ పరిశోధక విద్యార్థి బల్లారం ప్రసాద రావుకు డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ తెలిపారు. లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ఆచార్యులు ఆచార్యులు ఎం. ప్రశాంతకుమారి పర్యవేక్షణలో "జవహర్ నవోదయ విద్యాలయ లైబ్రరీస్ ఆఫ్ రాయలసీమ " అనే శీర్షికతో థీసిస్‌ను విశ్వవిద్యాలయానికి సమర్పించారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో ప్రసాదరావు లైబ్రరీ అసిస్టెంట్ గ్రేడ్ -1గా పని చేస్తున్నారు. ప్రసాదరావు కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందినవారు. తల్లిదండ్రులు దేవలక్షుమ్మ,బి. సుబ్బన్న, భార్య విజయలక్ష్మీ ల ప్రోత్సాహకం లభించిందన్నారు.

విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి : సిఎండి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అధికారులకు సూచించారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో అధికారులు/సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. విద్యుత్తు అంతరాయాలు (ఫీడర్ ట్రిప్పింగ్స్, బ్రేక్ డౌన్స్)పై నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సంస్థ పరిధిలో దీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, ఆర్. పద్మ, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు, విజయన్, రమణ పాల్గొన్నారు.

అనాలోచిత నిర్ణయం...రూ.8 లక్షలు వృథా..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయాధికారులు ఏ కార్యక్రమం ఎందుకు చేస్తారో..! ఎవరి కోసం చేస్తారో..! ఎందుకు మానుకుంటారో..? వారికే తెలియదు. నిధులు వధాగా ఖర్చు పెట్టడం, దుబారా చేయడంలో వారిది అందె వేసిన చెయ్యనే చెప్పాలి. దీనికి అనేక ఉదాహరణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ. 8 లక్షల రూపాయలతో ఫైబర్ తో చేసిన బంకు లాంటి దుకాణాన్ని కొనుగోలు చేశారు. ఈవో కార్యాలయానికి వెళ్లే గేటు సమీపంలో దాన్ని ప్రారంభించారు. దేవస్థానం ఫోటోలు, లామినేషన్ల విక్రయం జరిగింది. వారం రోజుల తర్వాత మూత వేశారు. అప్పటినుంచి అది మూత లోనే ఉంది. ఎందుకు కొనుగోలు చేశారో ...ఎందుకు ప్రారంభించారో.. ఎందుకు మూత వేశారో సమాధానాలు లేని ప్రశ్నలు. ఇటువంటి దుబారా ఖర్చులు ప్రతిపాదించిన, అమలు చేసిన వారి నుంచి రికవరీ చేస్తే వధా ఖర్చులు కొంతమేరకైనా తగ్గుతాయనడంలో సందేహం లేదు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఫ్లైఓవర్ కింద డివైడర్‌ను తొలగించాలి

తిరుపతి టౌన్ : శ్రీనివాస సేతు (గరుడ వారధి) కపిలతీర్థం మార్గంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద శివ జ్యోతి నగర్ కు వెళ్లే దారిలో ఉన్న డివైడర్ను తొలగించాలని స్థానికుల సూచనల మేరకు పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే మురళీమోహన్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక శివ జ్యోతి నగర్ వెళ్లే మార్గంలో తుమ్మవాని గుంట మున్సిపల్ హై స్కూల్ , జర్నలిస్ట్ కాలనీ , సత్యనారాయణపురం వరకు ఇటువైపు నుంచి వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ జ్యోతి నగర్ వాసులు సుజాత , స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు .

బీసీ హాస్టల్లో సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయండి : జెవివి

రేణిగుంట : బీసీ హాస్టల్లోని మరుగుదొడ్ల సెప్టిక్‌ట్యాంక్‌ను శుభ్రం చేయాలని జెవివి నేతలు ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. జెవివి కార్యదర్శి కె.కుప్పస్వామి, విద్యా వికాస వేదిక కన్వీనర్ ఒ.వెంకటరమణ మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్‌ను మరమ్మతులు చేయడానికి అధికారులు పరిశీలించి 2లక్షల 50వేలను మంజూరు చేశారన్నారు. అయితే మైన్స్ అండ్ జియాలజీ డిపార్టుమెంట్ నగదు మంజూరు చేయలేదన్నారు. విద్యార్థులు అనారోగ్యం పాలు కాకముందే మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

1 నుండి శ్రీవారి పుష్కరిణి మూత

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలో శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు గాను ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు పుష్కరిణిని మూసివేస్తారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. సాధారణంగా స్వామి పుష్కరిణిలో నీరు నిల్వ ఉండే అవకాశం లేదు. పుష్కరిణిలోని నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం చొప్పున నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగిస్తారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక నెల రోజుల పాటు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్న చిన్న మరమ్మతులను పూర్తి చేస్తారు. పుష్కరిణి మరమ్మతుల కోసం మొదటి పది రోజుల పాటు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తి చేస్తారు. చివరి పది రోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు.

శ్రీవాణి భక్తులకు శాశ్వత టికెట్ల జారీ కేంద్రం

తిరుమల : తిరుమలలో శ్రీవాణి భక్తులకు శాశ్వత టికెట్ల జారీ కేంద్రం ఏర్పాటుకు టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సోమవారం జేఈవో వీరబ్రహ్మంతో కలిసి పలు ప్రాంతాలలో స్థలాన్ని పరిశీలించారు. గోకులం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలం, ఆదిశేషు విశ్రాంతి గహం ప్రక్కన వున్న టీటీడీ కల్యాణ మండపం ప్రాంతం, తిరుమల డిఎఫ్ఓ కార్యాలయం పరిశీలించారు. అనంతరం ఇటీవల ఆధునీకరించిన అన్నమయ్య భవనంలోని సమావేశ మందిరంను పరిశీలించారు.

కొత్తకండ్రిగలో పడగ విప్పిన రాజకీయ కక్షలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలంలోని గుండేలిగుంట పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రాజకీయ కక్షలు పడగవిప్పాయి. అధికార పార్టీ టీడీపీ, ప్రతిపక్ష పార్టీ వైసీపీ నేతలు పాత రాజకీయ కక్షల నేపథ్యంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు. వారం రోజులుగా జరుగుతున్న ఇరు రగూపుల దాడిలో ఇప్పటికే ఏడుగురు గాయపడ్డారు. ఇలా ప్రతి రోజూ గ్రామంలో రాజకీయ కక్షల నేపథ్యంలో దాడులు జరుగుతుండడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు నెలలు కావస్తోంది. ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాక ఓ పది రోజులపాటు గ్రామాల్లో రాజకీయ కక్షల నేపథ్యంలో గొడవలు రాకుండా పోలీసులు నిఘా ఉంచారు. అయితే వారిని మళ్లీ తిరిగి రప్పించడంతో గ్రామాల్లో మళ్లీ ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. పోలీసు ఉన్నతాధికారులు సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది.

అవగాహనా కార్యక్రమాలు చేపడతాం: ఉమామహేశ్వర్ రెడ్డి, డీఎస్పీ, శ్రీకాళహస్తి.

కొత్తకండ్రిగ గ్రామంలో ఇది గ్రూపుల మధ్య దాడులు జరిగిన సంగతి వాస్తవమే.ఇరు గ్రూపులపై కేసులు నమోదు అయ్యాయి. గ్రామంలో మళ్లీ ఘర్షణ వాతావరణం తలెత్తకుండా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. రాజకీయ కక్షలు పడగ విప్పకుండా సమస్యాత్మక గ్రామాలపై దష్టి సారిస్తాం.

రోడ్డు సమస్యలు పరిష్కరించండి
కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: సత్యవేడు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ఆర్‌అండ్‌బి రోడ్ల పనులు సత్వరం చేపట్టి పూర్తి చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్ వెంకటేశ్వర్లును కోరారు. సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సత్యవేడు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి త్వరలో ఏదో ఒక మండలంలో నియోజకవర్గ స్థాయి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ కిరణ్‌కుమార్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రధానంగా భూ సమస్యలు ఇంటి స్థల పట్టాలు వ్యక్తిగత సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలను వినతుల అందాయి. గూడూరు డివిజన్ పరిధిలోని సమస్యలు వీలైనంత త్వరిత గతిన పరిష్కరిస్తామని ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ, ఏఐటియుసీ, చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు.అనంతరం చేనేత నాయకులు ఆర్‌డీవో కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు పాలక వర్గ ఎన్నికలు నిర్వహించాలన్నారు. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. సిల్క్ రాయితీని రెండు వేల నుండి మూడు వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని, ముద్రా రుణాలు ఇప్పించి ప్రతిసారి సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశి , పట్టణ కార్యదర్శి కాలేషా లు మాట్లాడుతూ చేనేత వస్త్ర ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి సబ్సిడీతో వృత్తి పరికరాలను చేనేతకార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, కార్యదర్శి నారాయణ, చేనేత కార్మిక నాయకులు భాస్కర్, కోటయ్య, యశోదమ్మ పాల్గొన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించండి
ఎస్‌పికి ఎమ్మెల్యే అభ్యర్థన

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని ఇందుకు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎస్‌పి సుబ్బారాయుడును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. తిరుపతి ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో ఎస్‌పిని ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ సత్యవేడు నియోజకవర్గంలోని ఐదు మండలాలు తమిళనాడు సరిహద్దుగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఉంచాలని ఎమ్మెల్యే కోరారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పక్కా ఆధారాలతోనే ఎస్‌ఐ, ఎస్‌ఐ ఆఫీసర్లు కేసులు నమోదు చేయాలని, వీలైనంత మేరకు సమస్యలు సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్పీ కి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎస్‌పి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు.

'హెపటైటిస్ డే' నాటిక ప్రదర్శన

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రోబయాలజీ, మైక్రోబయాలజీ సొసైటీ ఇండియా, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 20 సంయుక్తంగా ప్రపంచ హెపటైటిస్ డే పై నాటికను వర్సిటీ గాంధీ స్క్వేర్ వద్ద సోమవారం సాయంత్రం ప్రదర్శించారు. కలుషిత ఆహారం, నీరు, రక్తమార్పిడి మొదలైన వాటి ద్వారా వైరల్ హెపటైటిస్ వివిధ రకాల హెపటైటిస్‌పై నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొ. ఎం. విద్యా వతి, విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.జయ మాధురి, ప్రొఫెసర్ పి.సువర్ణ లతాదేవి పాల్గొన్నారు.

ఎస్వీయూ పరిపాలన భవనంలో విసి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగం కేంద్రం, అకడమిక్ , ఫైనాన్స్ విభాగాలను ఇన్‌ఛార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొందరు ఉద్యోగులతో ఫైళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలించారు. సంబంధిత విభాగ అధికారులకు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. నిబంధనలు పాటించని ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు సహక రిస్తూ, స్నేహభావంతో త్వరితగతిన పనులు చేయాలని,అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.

స్విమ్స్‌లో పీజీ కోర్సులకు నోటిఫికేషన్

తిరుపతి సిటి : స్విమ్స్ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైంది. జూలై 15న నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు స్విమ్స్ వెబ్‌సైట్‌లో లభిస్తా యి. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 8వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'డీఎంహెచ్‌వో నిజస్వరూపాన్ని త్వరలో బయట పెడతా'

తిరుపతి (మంగళం): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి అక్రమాలను త్వరలో బయట పెడతానని సమతా సైనిక్ దళ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధికోట సుబ్రమణ్యం అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్రీహరి అక్రమాలపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను కోరడంతో ఆయన బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ఆయనపై చర్యలు తీసుకోకుంటే కోర్టులను శ్రీహరి బాధితులు రోడ్డు ఎక్కుతున్నారని. రాజకీయ అండతో చేస్తున్న అక్రమాలను త్వరలోనే ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వరుణ్, లాలూ ప్రసాద్ యాదవ్, రమణ పాల్గొన్నారు.

ఆర్‌పి హేమలతపై న్యాయ విచారణ జరపాలి

తిరుపతి(మంగళం): తిరుపతి మెప్మా విభాగంలో ఆర్పీగా విధులు నిర్వహించే హేమలత జరుపుతున్న ఆర్థిక కార్యకలాపాలపై, ఆమె వేధింపులపై న్యాయ విచారణ జరిపించాలని తిరుపతి నగర పరిధిలోని గుత్తాబండ చెందిన గాయత్రి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ సొంత అవసరాల నిమిత్తం ఆర్పీ హేమలత వద్ద ఐదు లక్షల రూపాయలు వడ్డీకి తీసుకున్నామని, ఇప్పటికి 40 లక్షల రూపాయలను చెల్లించిన మా చెక్కులను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ, తన గుండాల్లాంటి మనుషులతో ఇంటిపై రాత్రులలో వచ్చి బెదిరిస్తూ, గొడవలకు దిగుతున్నారని వాపోయారు. తనను చంపేస్తానని ఆమె బహిరంగంగా బెదిరిస్తోందని, ఆర్పీ హేమలత వలన తనకు ప్రాణహాని వుందని తెలిపారు.

నామినేటెడ్ పదవులపై ఆసక్తి

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: టిడిపి అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో కష్టపడిన కూటమికి చెందిన తెలుగు తమ్ముళ్లు నామినేటెడ్ పదవులపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా చంద్రగిరి నియోజక వర్గంలో 1994 నుండి 1999 వరకు టిడిపి తరపున నారా రామ్మూర్తి నాయుడు ఎమ్మెల్యేగా కొనసాగారు. ఆ తరువాత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ తరపున గల్లా అరుణ్ కుమారి మూడుసార్లు, వైసిపి తరపున చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రెండుసార్లు గెలిచారు. ఇటీవల నిర్వహించిన 2024 ఎన్నికలలో రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని చంద్రగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన పులివర్తి నానితో పాటు ఆరు మండలాల్లోని తెలుగు తమ్ముళ్లు చాలెంజ్‌గా తీసుకుని కూటమిలో ఉన్న ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కష్టపడి పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించారు. ఈ క్రమంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన, టిడిపి, బిజెపిలలో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చే అవకాశం వుంది.

సీనియర్లకే నామినేటెడ్ పదవులు

ఎన్నికల సమయంలో కూటమిగా ఏర్పడి కష్టపడి పని చేసిన వారికి కచ్చితంగా నామినేటెడ్ పదవులు వరిస్తాయని సమాచారం. చంద్రగిరి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో పోలిస్తే ఎర్రా వారిపాలెం మండలంలో తక్కువ నామినేటెడ్ పదవులు ఉన్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని12 పంచాయతీలలో కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులకే నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం వుంది. ముఖ్యంగా తలకోన బోర్డు ఛైర్మన్, మార్కెట్ యార్డు, సింగిల్ విండో, హాస్పిటల్స్ స్కూల్స్‌లలో మాత్రమే నామినేటెడ్ పోస్టులు ఉండడంతో సీనియర్ నాయకులకు అందరికీ సమన్యాయం చేసేందుకు ఎమ్మెల్యే పులివర్తి నాని అడుగులు వేస్తున్నారు. ఎర్రావారిపాలెం మండలం నుంచి నామినేటెడ్ పదవి కుర్చీల కోసం సీనియర్ నాయకులు ఎమ్మెల్యే నానిని కలిసి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తలకోన ఆలయ ఛైర్మన్ పదవిని దళితులకే కేటాయించాలని మరోపక్క దళిత సంఘ నాయకులు ఎమ్మెల్యే నానితో కలిసినట్లు వినికిడి. అధిష్టానం ఆదేశానుసారం బిజెపి 10 శాతం ,జనసేనకు 30 శాతం, టిడిపికి 60 శాతం మేరకు నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంది. నామినేటెడ్ పదవులు దక్కని కొంతమంది సీనియర్ నాయకులను ఓదార్చే పనిలో ఉన్నట్లు సమాచారం.

- కష్టపడిన సీనియర్ నాయకులకే పదవులు?
- ఎమ్మెల్యే పులివర్తి నాని కసరత్తు

పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత

ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని జిల్లా రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్లు ప్రసాద్ నాయుడు తెలిపారు. అధిష్టానం ఆదేశానుసారం చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేసి వారి అభివృద్ధికి ఆర్థికంగా, సామాజికంగా ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే పులివర్తి నాని తోడ్పడుతారని ప్రసాద్ పేర్కొన్నారు.

రూ.3 కోట్లతో రామగిరి ఆలయాభివృద్ధి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: రామగిరి గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా విరాజిల్లాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్షించారు. రూ.3 కోట్లతో ఆలయ అభివృద్ధి చేపడుతామని ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పాపామని పేర్కొన్నారు. సోమవారం ఆడికృత్తిక సందర్భంగా రామగిరి సుబ్రహ్మణ్య స్వామి, వాలీశ్వర స్వామి, కాలభైరవ స్వామి ఆలయాల క్లస్టర్ ఇన్‌ఛార్జి ఇలంగోవన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన పుణ్యక్షేత్రాల నిలయం రామగిరి అని, శ్రీ వాలీశ్వర స్వామి ఆలయ పుష్కరణిలో ఎంతటి కరువు వచ్చినా, ఏడాది పొడవునా నందీశ్వరుని నోటి నుండి నీరు ప్రవహి స్తుందని, ఈ నీటిని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తాగునీటి అవసరాలకు వినియోగిస్తుంటారని ఎమ్మెల్యే వివరించారు. ఇక్కడి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహి స్తారని, భారీ సంఖ్యలో భక్తులు వస్తారని ఇంతటి గొప్ప ఆలయాలకు నిలయమైన రామగిరిని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసి, నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నిధులు మంజూరు చేయించి ఇక్కడి ఆలయాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సుమాంజాలి, ఎంపీడీవో రాధ రాణి, జయచంద్ర నాయుడు,చిన్న, రజిని, మణి ఢిల్లీ బాబు,అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

షాపింగ్ కాంప్లెక్స్ పనులు ఆపండి..
తహశీల్దారు కార్యాలయం ఎదుట దళితుల నిరసన

ప్రజాశక్తి - బాలాయపల్లి : నాయుడుపేట - వెంకటగిరి మార్గంలోని మేల్చూరు గ్రామంలో రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలంలో దళితులను బెదిరించి చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ పనులను వెంటనే ఆపాలని కోరుతూ తహశీల్దారు కార్యా లయం ఎదుట మేల్చూరు గ్రామ దళితులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ 1985లో గ్రామ సర్వే నెంబర్ 8లో దళితులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం రెవెన్యూ అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకో వట్లేదని తెలిపారు. నాయుడుపేట- వెంకటగిరి ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటంవల్ల ఈ ప్రభుత్వ స్థలం రూ.కోట్లు విలువ చేస్తోందన్నారు. ఈ స్థలం వివాదంలో వుందని షాపింగ్ కాంప్లెక్స్ పనులు ఆపాలని వారిస్తే తమను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో షాపింగ్ కాంప్లెక్స్ పనులు కట్టవద్దని అడిగినందుకు దాడి చేసి హత్య చేసిన సంఘటనలు ఉన్నాయని దీంతో తమకు భయమేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రే మట్టి తోలడం, రాత్రి అయితే పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి రెవెన్యూ అధికారులు కొమ్ము కాస్తున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి దళితులకు ఇచ్చిన ఇంటి స్థలాలను ఇప్పించేలా ప్రత్యేకమైన చర్యలు చేప ట్టాలని కోరారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దళితులు

రాష్ట్రంలో ఆటవిక, అరాచక పాలన: వైసిపి

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: రాష్ట్రంలో ఆటవిక, ఆరాచక పాలన కొనసాగు తోందని కూటమి ప్రభుత్వం విడుదల చేస్తున్నవి శ్వేత పత్రాలు కావని, సాకు పత్రాలు అని వైసిపి సత్యవేడు నియోజకవర్గ సమన్వయ కర్త నూకతోటి రాజేష్ అన్నారు. హామీలు అమలు చేయలేక కాలయాపన చేస్తున్నారని సీఎం చంద్రబాబుపై ఆయన ధ్వజమెత్తారు. సోమవారం రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. కేవలం 50 రోజుల పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ అంటే అరాచకం, ఆటవిక పాలన అనే బ్రాండ్ ఇమేజ్‌ను సృష్టించారని విమర్శిం చారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకొచ్చిన తర్వాత అమలు చేయలేక సీఎం గత వైసిపి ప్రభుత్వంపై బురద చల్లేందుకు విడుదల చేస్తున్నవి శ్వేత పత్రాలు కావని అవన్నీ సాకుపత్రాలని తెలిపారు. పూర్తిస్థాయిలో అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టకుండా కేవలం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ప్రజలను మభ్య పెట్టేందుకే అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరారు. సత్యవేడు నియోజక వర్గంలోని కొన్ని గ్రామాల్లో వైసిపి జెండా దిమ్మె లను, శిలా ఫలకాలను ధ్వంసం చేయడం, మరికొన్ని చోట్ల అల్లర్లు సృష్టించడం బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇవన్నీ తాత్కాలికమేనని, ఎవ్వరూ భయపడాల్సిన పని లేదని, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని రాజేష్ భరోసా ఇచ్చారు.

నూకతోటి రాజేష్, వైసిపి సత్యవేడు ఇన్‌ఛార్జి

ఏపీ పంచాయతీరాజ్ అసోసియేషన్ డివిజన్ సెక్రటరీగా భాస్కర్

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: ఏపీ పంచాయతీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ప్రభు రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండల, శ్రీకాళహస్తి డివిజన్ పంచాయతీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా హరిప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా యూసఫ్ ఖాన్, అల్లెబ్బ, కోశాధికారి నాగరత్నమ్మ, డివిజన్ సెక్రెటరీగా శ్రీకాళహస్తి మండలం అమ్మపాలెం పంచా యతీ గ్రామ సచివాలయ డిడిఓ నీలం భాస్కర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రెటరీ భాస్కర్ మాట్లాడుతూ అసోసియేషన్ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి మండలం, శ్రీకాళహస్తి డివిజన్ స్థాయి పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నీలం భాస్కర్‌ను డివిజన్ సెక్రెటరీగా ఎన్ను కోవడంతో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

ట్రాఫిక్ ఇబ్బందులు !
- నియంత్రించకుంటే ఇక్కట్లే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలో ఏదైనా పండగ వస్తే ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. చిన్నపాటి పండగ వచ్చినా, పెద్ద పండగ వచ్చినా అంతే..పుత్తూరు పట్టణంలోకి బస్సులు రాకుండా రోడ్డును బ్లాక్ చేస్తున్నారు. కనీసం ప్రజలకు అధికారులు సూచనలు కూడా ఇవ్వడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే షేర్ ఆటోలు మాత్రం విచ్చల విడిగా తిరిగేం దుకు అనుమతులు ఎలా ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. పండగ పూట షేర్ ఆటోలు పూర్తిగా నిలిపివేస్తే కొంత వరకు ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చని స్థానికులు అంటున్నారు. పట్టణంలోని ప్రజలు తిరపతి వెళ్లాలంటే ఇక బైపాస్‌కి వెళ్లి బస్సు ఎక్కాల్సిందే అని, తిరుపతి నుండి పుత్తూరు కి వస్తే బైపాస్‌లో దిగాల్సిందే అంటు న్నారు. దీనికి తోడు పుత్తూరులో ఎప్పుడు రైల్వే గేటు కష్టాలే ఎదురవు తుంటాయి. అందువల్ల పుత్తూరులో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరు తున్నారు.

రోడ్డును బ్లాక్ చేసిన పోలీసులు

ఎస్‌వియూ కాలేజ్ డెవలప్‌మెంటు కౌన్సిల్ డీన్‌గా చంద్రాయుడు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ గా ఎస్‌వియూ జియాగ్రఫీ విభాగానికి చెందిన ఆచార్య ఎన్ చంద్రాయుడును నియమిస్తూ విశ్వ విద్యాలయ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా సోమవారం సాయంత్రం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వానిది గాలి మాటలే: మాజీ ఎంపీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రపంచ బ్యాంకు ఎక్కడా రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వదని, కేంద్ర ప్రభుత్వం గాలి మాటలు చెబుతూ సిఎం చంద్రబాబు చెవిలో పువ్వులు పెట్టే ప్రయత్నం చేస్తోందని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ఏదో చేస్తున్నామని కేంద్రం మాయమాటలు చెబుతోందన్నారు. సిఎం చంద్రబాబు అమరావతిని చూపి అర్రులు చాస్తున్నారన్నారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంతో మంది దళితుల అభివృద్ధికి తోడ్పాటు పొందారని, ఇతర రాష్ట్రాలలో ఇలాంటి కార్పొరేషన్ నడుస్తున్నా ఆంధ్రప్రదేశ్ లో లేకపోవడం నవ్వుకునే పరిస్థితి తెచ్చారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక, రెవెన్యూ వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, వాటిని గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం చేసే భూములను నాశనం చేసి అప్పులు పుట్టించుకోవడానికి ప్రపంచ బ్యాంకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోదన్నారు. పోలవరానికి గత ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంత ఖర్చు పెట్టారు? చంద్రబాబు ఎంత ఖర్చు పెట్టారో ప్రజలకు వివరించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో రూ.7.5 లక్షల కోట్లు అప్పు చేసిందని చెబుతున్న తరుణంలో, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 13.5 కోట్ల రూపాయలు అప్పు అని చెప్పడం ప్రజలను గందరగోళానికి నెడుతోందన్నారు.

ఘనంగా ఆడికృత్తిక ఉత్సవాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం:

తనపల్లి పంచాయతీలో పద్మగిరి కొండపై వెలసిన శ్రీ బాల జ్ఞాన దండాయుధపాని స్వామి ఆడికృత్తిక ఉత్సవాల్లో సోమవారం ఉదయం స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పులివర్తి నానికి గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యుల పేరుపై అర్చన చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, బిరుదుల భాస్కర్ రెడ్డి, ఏ మధు నాయుడు, శ్రీధర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోమవారం రాత్రి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంకీర్తనలు, హరికథలు, కోలాటాలు భక్త భజనలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. తిరుపతి పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రామచంద్రపురం మండలంలోని అనుపల్లి గ్రామంలో ఆడికృత్తిక సందర్భంగా గ్రామస్తులు కావిళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు.

పట్టు వస్త్రాలు తీసుకెళుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని



అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు పోతుగుంట విజయబాబు

పుత్తూరు టౌన్ : రూరల్ మండల పరిధిలోని సిరుగురాజుపాలెం పంచాయ తీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి రవి నాయుడు, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి ధనపాల్, ఎంపీటీసీ శ్రీజ బాలాజీ నాయుడు, సూపర్ బజార్ ఛైర్మన్ చంద్రయాదవ్, నాయకులు దాసరి విజయ్ చౌదరి, వాడియార్ బాబు రెడ్డి, ప్రవీణ్ నాయుడు, అజయ్ చౌదరి, అప్పయ్య నాయుడు, మేఘనాథ్, రవి యాదవ్, కుమార్ రెడ్డి, బాబు రాయల్, మేఘనాథ్, పరంధామ్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో యువత జీవితం నాశనం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌వియూ విసి అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్ : డ్రగ్స్, మాదక ద్రవ్యాలతో యువత జీవితం నాశనం అవుతోందని వాటికి దూరం గా వుండాలని ఎస్‌వియూ విసి సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. తిరుపతి నగరంలోని విద్యా సంస్థల్లో డ్రగ్స్, గంజాయి నిరోధానికి తెలుగు యువత ఆధ్వర్యంలో చేపట్టిన యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ క్యాంప్ పోస్టర్లను ఎస్‌వియూ ఉపకులపతి సిహెచ్ అప్పారావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని దీనివల్ల అనేక సమస్యలు సమాజంలో తలెత్తుతున్నాయని దీనిపై తెలుగు యువత అవగాహన కార్యక్ర మాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఎస్వీ యూనివర్సిటీలోనూ డ్రగ్స్ నిరోధానికి విద్యార్థులతో, అధ్యాపకులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రాగల ఆనందగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె రామ్మోహన్ మాట్లాడుతూ గతంలో మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్ వుందని, యువతకు గంజాయి , డ్రగ్స్ గత ప్రభుత్వ పాలనలో విచ్చలవిడిగా దొరికేవని వీటిని రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోం దన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు అడ్డాగా కొన్ని ముఠాలు డ్రగ్స్ సంస్కృతిని తీసుకొచ్చాయని వీటన్నిటిని నిర్మూలించేందుకు యువతకు అవగాహన కల్పించేందుకు విద్యా సంస్థల్లో ఆగస్టు ఒకటి నుంచి యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందనం అకాడమీ ఛైర్మన్ పత్తిపాటి వివేక్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి ఆర్‌కె నాయుడు, టిఎన్‌ఎస్‌ఎఫ్ తెలుగు యువత నాయకులు భీష్మ, శ్రీరామ్, బషీర్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కిడ్నాప్ కేసు ఛేదింపు
నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: భాకరాపేట స్టేషన్ పరిధిలోని కిడ్నాప్ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. డబ్బు కోసం బాధితుడిని నిందితులు కిడ్నాప్ చేశారు. కిడ్నాపర్లు తప్పించుకునేందుకు ముప్పు తిప్పలు పెట్టినా పోలీసులు అత్యంత చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. కిడ్నాప్ చేసేం దుకు ఉపయోగించిన నకిలీ పిస్టల్, మత్తుమందు ఇంజక్షన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి సుబ్బారాయుడు తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండలం చెరువుముందరపల్లి గ్రామానికి చెందిన జంగం భాస్కర్ ను ఈ నెల 24వ తేదీ సుమారు ఉదయం 8.45 గంటల ప్రాంతంలో భాకరాపేట ఘాట్ రోడ్డు పెట్రోల్ బంకు సమీపంలో తన ఆటోలో వెళుతుండగా కిడ్నాపర్లు నకిలీ తుపాకి చూపి కిడ్నాప్ చేశారు. అతనికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి అక్కడక్కడ కారులో తిప్పారన్నారు. బాధితుడి ఫోనుతో అతని కుమారుడు రెడ్డి కిరణ్‌కు రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుదరక పోవడంతో ఒకటిన్నర కోటి ఇవ్వాలని, లేకుంటే భాస్కర్‌ను చంపుతామని బెదిరించారు. బాధితుడి కుమారుడు భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఎస్‌పి అదనపు ఎస్‌పి కులశేఖర్ పర్యవేక్షణలో, చంద్రగిరి డిఎస్‌పి నరసింగప్ప ఆధ్వర్యంలో ఎస్‌బి భాకరాపేట, తిరుచానూరు, సైబర్ సెల్ సిఐల ద్వారా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారన్నారు. 29వ తేదీ ఉదయం 7గంటల ప్రాంతంలో భాకరాపేట ఘాట్ రోడ్డులోని ఊర్జా హోటల్ వద్ద కిడ్నాపర్లను గుర్తించి వెంబడించగా కారులో తప్పించుకునే ప్రయత్నంలో పోలీస్ వాహనాన్ని ఢీకొట్టారని, పోలీసులు చాకచక్యంగా కిడ్నాపర్లను పట్టుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు నిందితులు ఇర్ఫాన్, అంజి లు పారిపోయారన్నారు. పట్టుబడిన నిందితులపై గతంలో బెంగుళూరు, రొంపిచెర్ల, భాకరాపేట, రాయచోటి లలో దొంగతనం, ఎర్రచందనం కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసు ఛేదింపులో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందిం చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి కులశేఖర్, చంద్రగిరి డిఎస్‌పి నరసింగప్ప, సిఐలు శ్రీనివాసులు, శ్రీకాంత్ రెడ్డి, మస్తాన్ వలి, భాకరాపేట ఇన్‌ఛార్జి ఎస్‌ఐ ఈశ్వరయ్య, భాకరాపేట సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాలు ఏర్పాటుకు తాత్కాలిక వేలంపాట

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీ పరిధిలోని ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా తాత్కాలిక(తోపు)ప్రత్యేక మార్కెట్‌కు సంబంధించిన ఆగస్టు 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 15 రోజులు గుత్తదారులు వసూలు చేసుకునేందుకు అవసరమైన వేలంపాటను సోమవారం స్థానిక మున్సిపాల్టీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. ఈ బహిరంగ వేలం పాటలో 20 మంది ధరావత్తు రుసుం చెల్లించి వేలంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుత్తూరు మున్సిపాల్టీ, గేట్ పుత్తూరుకు చెందిన విఏ దినేష్ వేలంపాట మొత్తం రూ.3 లక్షలా34 వేలకు (జిఎస్‌టి 18 శాతం అదనం) పాటపాడి దుకాణాల ఏర్పాటు హక్కును చేజిక్కించుకున్నారు. ఈ అధిక వేలం పాట దారుడుగా నిలిచిన గుత్తదారునికి కౌన్సిల్ ఆమోదం కోసం పంపామని మున్సిపాల్టీ కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డి తెలిపారు.

మహిళా వర్సిటీలో మత్తు పదార్థాలను నివారించండి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి యూనివర్సిటీలో మత్తు పదార్థాలను నివారించాలని ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, పిడిఎస్‌ఓ, ఎన్‌ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు ఇన్‌ఛార్జి విసి ఉమామహేశ్వని కోరాయి. యూనివర్సిటీలో మద్యం మత పదార్థాల పట్ల అవగాహన సదస్సులను నిర్వహించి, కౌన్సెలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ అక్బర్, ఏఐఎస్‌ఎఫ్ చిన్న, పిడిఎస్‌ఓ ఆర్ ఆశ, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

జూ పార్కులో ఘనంగా ప్రపంచ పులుల దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాలలో సోమవారం ప్రపంచ పులుల దినోత్సవాన్ని సెట్విన్ సంయుక్త సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పులులను పరిరక్షించడం పర్యావరణాన్ని కాపాడుకోవడం అనే అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను సెట్విన్ సీఈవో మురళీకృష్ణ, జూ క్యూరేటర్ సెల్వం చేతుల మీదుగా అందించారు.

In The Court of the 1st Additional Junior Civil Judge of Tirupati
O.S.No.1092/2021

Canara Bank, Formerly Known as Syndicate Brank, Tiruchanoor, Rep by Senior Manager, Tiruchanoor ...Plaintiff

V/s

O.Lakshmi ...Defendant

SUMMONS TO DEFENDANT

O.Lakshmi W/o O.Vijay Kumar, D.No.6-13, Kothaveedhi, Tiruchanoor, Tirupati Rural Mandal

please take suit summons that in the above suit filed by the plaintiff against you is posted to **07.08.2024** for your appearance before the above court if you got any objections attend the above date at 10.30 AM and file the same failing which the matter will be decided exparte.

MAVILLA HARISH
Advocate, Tirupati. Cell: 9949995779

In The Court of the 1st Additional Junior Civil Judge of Tirupati
O.S.No.1236/2021

Canara Bank, Formerly Known as Syndicate Brank, Tiruchanoor, Rep by Senior Manager, Tiruchanoor ...Plaintiff

V/s

D.Sreenu & anothers ...Defendants

SUMMONS TO DEFENDANT NO.2

S.Jeeva Bai, W/o Pattu Kota, Nakkala Colony, Tiruchanoor, Tirupati Rural Mandal

please take suit summons that in the above suit filed by the plaintiff against you is posted to **07.08.2024** for your appearance before the above court if you got any objections attend the above date at 10.30 AM and file the same failing which the matter will be decided exparte.

MAVILLA HARISH
Advocate, Tirupati. Cell: 9949995779

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE:: TIRUPATI
S.O.P.NO. 4 OF 2024

Between:
1. K. Munilakshmi
2. K.Kishore
3. K.Devendra ...Petitioner

And:
Nil: ...Respondents

GENERAL NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై దావాలో కనబరచిన మునుపుదారులు వేసుకున్న మనవు ఏమనగా కె.జయశేఖర్ 07.05.2021న మరణించినారు.కావున వారి వారసులు/మనువుదారులు వారసత్వపు సర్టిఫికేట్ కొరకు మనువు పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ఎవరికైనను అభ్యంతరములు వున్న యెడల 14.08.2024, పై కోర్టుకు వచ్చి ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును.

ఇట్లు
P.BALARAM,
M.RAMACHANDRA REDDY
Advocates, Tirupati
Cell No: 9948156064

మహారాజశ్రీ గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జీవారి కోర్టు, తిరుపతి
O.S No.168/2016

యం.సుబ్బలక్ష్మి ...వాది
యన్.రఘుపతి (Died) అతని వారసులు మరియు వగైరాలు ...ప్రతివాదులు

To
యన్.చంద్రకళ, D/o. లేట్ యన్. రఘుపతి, డోర్ నెం.40, కోలావీధి, తిరుపతి

9వ ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో వాది, దావా షెడ్యూలు ఆస్తిపై హక్కును కోరుతూ మరియు తన స్వాధీన అనుభవాన్ని ప్రతి వాదులు గానీ, వారి అనుచరులుగానీ, ఆటంకపరచకూడదని, ప్రతివాదులపై దాఖలు పరచిన పై దావాలో 9వ ప్రతివాది అయిన మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది: 16.08.2024న పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.
వాయిదా: 16.08.2024

ఇట్లు
Sd. J. DASARADA
Advocate, Tirupati
Cell No: 9849169254

బహిరంగ ప్రకటన

కె.దిలీప్ కుమార్ తండ్రి కె.క్రిష్ణయ్య, నివాసం డో.నెం.2-131, రాచగన్నేరు విలేజ్, శ్రీకాళహస్తి వారి తరపున తెలియజేయడం ఏమనగా! నా క్లయింట్ స్థిరాస్తికి సంబంధించి లింక్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబరు 3057/2006 నీ తేన యింటి నందు పోగొట్టుకున్నారు. సదరు పత్రము ఎంత వెతికినను దొరకలేదు. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింట్ కు పైన తెలిపిన అడ్రస్సునందు ఇవ్వవలసినది. అట్లు కాకుండా సదరు పత్రము పై ఏలాంటి విక్రయ,అగ్రిమెంట్, తనఖాలు చేసిన యెడల అవి చట్టరీత్యా ఎంతమాత్రము చెల్లనేరవు. అట్టివార్లపై నా క్లయింట్ తీసుకును సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించెడమైనది.

SCHEDULE OF PROPERTY

Chittoor District- Sri Balaji Reg. Dist.-Tirupati-Sri Kalahasthi Sub.Dist.-Sri Kalahasthi Mandal- Rachagunneri Village accounts SY.no.317/1 wet land Ac.0.06 cents out of Ac.0.17 1/2 cents out of Ac.1.98 cents -in this ad-measuring an extent of 286 sq yds of site bounded on: East : Harinath Site South Lands of Manoj Kumar, Viswal, Masthanaiah West: Baata(Road) North Baata(Road) 1st measurement East to West on both sides: 58 ft or 17.90 mtrs North to South on both sides: 33 ft or 10.05 mtrs 2nd Measurement(Triangle site) Eastern side: 33 ft or 10.35 mtrs Western side: 46 ft or 14.17 mtrs Northern Side: 00 ft or 00 mtrs Southern side: 18.5 ft or 5.63 mtrs Measurements East to West :50 ft or 15.240 mtrs North to South: 20 ft or 6.096 mtrs Ad-measuring an extent of 286 sq yds of site.

R. RAJESH, B.A., B.L.,
Advocate
D.No.12-6-12,Prasanthi Nagar, Tiruchanuru, Cell: 9640720904